సాక్షి
పశ్చిమగోదావరి

శుక్రవారం । 19 । ఏప్రిల్ । 2024



మేమంతా.. మీ వెంటే.. తేతలిలో అభిమానుల సందడి



రావులపాలెం.. జన సంద్రం.. రావులపాలెంలో అశేష జనవాహినికి అభివాదం చేస్తున్న సీఎం జగన్

ఉప్పొంగిన జనగోదావరి

అదృష్టంగా భావిస్తున్నా..



సీఎం జగన్‌ను స్వయంగా కలవడం అదృష్టంగా భావిస్తున్నా. నా సమస్యను సావధానంగా విని సత్వర పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. నాకు ట్రిస్కూటీ మంజూరు చేయమని, జగనన్న విద్యాదీవెన ఆఖరి విడత నిలిచిపోయిందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాను.

– మైలే డేవిడ్ జార్జ్ ప్రైజ్, పెనుగొండ



ఆలకిస్తూ.. అభయమిస్తూ..
దివ్యాంగుడికి భరోసా ఇస్తున్న సీఎం జగన్

సావధానంగా విన్నారు



కొబ్బరి బొండాల వ్యాపారంలో తీవ్రంగా నష్టపోయానని, ఆర్థికంగా చితికి పోవడంతో అనారోగ్యానికి గురై ఇబ్బంది పడుతున్నానని సీఎం జగన్‌కు విన్నవించుకున్నా. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్నా.. ఆయన నా సమస్యను సావధానంగా విని భరోసా ఇచ్చారు.

– వేంద్ర మోహనరావు, సిద్ధాంతం



ఆనందహేల: బస్సులోని ప్రయాణికులు

అడుగడుగునా అమితాదరణ

- సీఎం జగన్ బస్సు యాత్రకు అపూర్వ స్పందన
- జాతీయ రహదారిపైకి పోటెత్తిన జనం
- జై జగన్ నినాదాలతో మార్మోగిన హైవే
- ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగిన ముఖ్యమంత్రి
- పశ్చిమగోదావరి జిల్లాలో ముగిసిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర

సాక్షి, భీమవరం: జననేత జనాదరణ ముందు మండు వేసవి చిన్నబోయింది.. ఓ వైపు నిప్పుల కొలిమిని తలపిస్తూ ప్రచండ భానుడి ప్రతాపం.. మరోవైపు వేడిసెగలు కక్కుతున్న జాతీయ రహదారి.. సంక్షేమ సారథిని చూసేందుకు పోటెత్తిన జనాభిమానం ముందు ఇవన్నీ వెలవెలబోయాయి.. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర పశ్చిమగోదావరి జిల్లాలో జన గోదారిని తలపిస్తూ దిగ్విజయంగా ముగిసింది.

ఒకరోజు విరామం తర్వాత

శ్రీరామనవమి వేడుకల నేపథ్యంలో మేమంతా సిద్ధం బస్సు యాత్రకు బుధవారం విరామం ప్రకటించిన విషయం తెలిసిందే. తణుకు మండలం తేతలి వద్ద రాత్రి బస క్యాంపు నుంచి గురువారం ఉదయం 10.30 గంటలకు బస్సు యాత్ర ప్రారంభమైంది. అప్పటికే వేడిగాలులతో సూర్యప్రతాపం ఉక్కిరిబిక్కిరి చేస్తున్నా సీఎం జగన్‌ను చూసేందుకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున పార్టీశ్రేణులు, అభిమానులు క్యాంపు సమీపంలోని జాతీయ రహదారిపైకి చేరుకున్నారు. సీఎం జగన్ వారందరినీ చూసి బస్సు ఆపి బయటకు వచ్చి అభివాదం చేస్తూ, పలకరిస్తూ ఉత్సాహం నింపారు. 'ప్లీజ్ హెల్ప్' అంటూ ప్లకార్డులతో ఉన్న మహిళలను చూసి.. వారితో మాట్లాడారు. తేతలి సెంటర్, తణుకు వై.జంక్షన్, శర్మిష్ఠ జంక్షన్, ఉండ్రాజవరం జంక్షన్, పెరవలి వై.జంక్షన్ మీదుగా బస్సు యాత్ర సాగింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాదిగా ప్రజలు ఆయా కూడళ్ల వద్దకు చేరుకుని జననేత రాక కోసం ఎదురుచూశారు. బస్సులోని సీఎం జగన్‌ను చూసి జై జగన్, సీఎం.. సీఎం.. అంటూ నినాదాలతో హోరెత్తిస్తూ ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి సైతం జనం ఉన్న ప్రతిచోటా బస్సు ఆపి బయటకు వచ్చి వారితో మాట్లాడారు. అలాగే వారి వినతులపై తక్షణమే స్పందిస్తూ, చిరునవ్వుతో అభివాదం చేస్తూ అందరిలో ఉత్సాహం నింపారు.



మమతానురాగాలతో..
సీఎం జగన్‌ను పలకరిస్తున్న ఓ సోదరి



జయహో జగన్.. వైఎస్సార్‌సీపీ జెండాలతో సందడి



దిష్టి తీసి.. ఆశీర్వదించి.. గుమ్మడి కాయలతో దిష్టి తీస్తున్న అక్కాచెల్లెమ్మలు

సత్వరమే స్పందించి..

పక్షవాతంతో బాధపడుతున్న తన 12 ఏళ్ల చిన్నారికి పింఛన్ ఇప్పించాలని వద్దూరుకు చెందిన తల్లి కోరగా, తేతలిలో జన్యుపరమైన సమస్యలతో బాధ పడుతున్న నరసింహ అనే దివ్యాంగునికి ప్రస్తుతం ఇస్తున్న రూ.3 వేల పింఛన్ రూ.5 వేలు చేయాలని అతని కుటుంబ సభ్యులు సీఎం జగన్‌ను కోరారు. ఆయా వినతులపై వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

సిద్ధాంతం.. ఘన స్వాగతం

గోదావరి వశిష్ట వారధి (సిద్ధాంతం బ్రిడ్జి) సమీపంలో ఆచంట నియోజకవర్గం దొంగరావిపాలెం వద్ద ఎమ్మెల్యే, ఆచంట అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆధ్వర్యంలో బస్సుయాత్రకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. సీఎం జగన్ బయటకు వచ్చి వారిని పలకరించారు. దొడ్డివారిపాలెంకు చెందిన రవికుమార్ రెండు కిడ్నీలు పాడయ్యాయని, వైద్యానికి ఇబ్బంది పడుతున్నానని, సిద్ధాంతానికి చెందిన కొబ్బరి బొండాల వ్యాపారి వేంద్ర మోహనరావు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నానని, అనారోగ్య సమస్యలు ఉన్నాయని, పెనుగొండకు చెందిన విద్యార్థి మైలే డేవిడ్ జార్జ్ ప్రైజ్ ట్రై స్కూటీ, జగనన్న విద్యాదీవెన కోసం అభ్యర్థించగా ఆయా వినతుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ తన సిబ్బందికి సూచించారు. అనంతరం వశిష్ట వారధి దాటి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోకి యాత్ర ప్రవేశించడంతో పశ్చిమగోదావరి జిల్లాలో రెండు రోజుల పాటు జరిగిన మేమంతా సిద్ధం బస్సుయాత్ర దిగ్విజయంగా ముగిసింది. బస్సు యాత్రలో మంత్రి, తణుకు అభ్యర్థి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, నరసాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాల సీఎం జగన్ పక్కన ఉన్నారు.



అన్నొచ్చాడు.. భారీ ఫ్లెక్సీతో మద్దతిస్తూ..



మా నమ్మకం నువ్వే జగన్.. యువతుల కేరింతలు



యువోత్సాహం.. వైఎస్సార్‌సీపీ జెండాలతో..



విజయం మనదే.. బ్యానర్‌లతో సంఘీభావం

బస్సు యాత్ర విజయవంతం

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



తణుకు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్ర, బహిరంగ సభ విజయవంతమయ్యాయని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. గురువారం తణుకులోని క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. భీమవరంలో సిద్ధం సభ జనసంద్రమైందని, బస్సు యాత్రకు ప్రజలు నీరాజనాలు పట్టారన్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా అవ్వాతాతలు, యువత, చిన్నారులు, మహిళలు సైతం రోడ్లపైకి వచ్చి సీఎం జగన్‌కు అభివాదాలు చేసిన దృశ్యాలు కనిపించాయన్నారు. రాజకీయంగా ఇంతటి ప్రజాదరణ పొందిన సీఎం జగన్ చరిత్రలో నిలుస్తారన్నారు. బస్సు యాత్ర, సిద్ధం సభలతో వెన్నులో వణుకు పుడుతున్న చంద్రబాబు అండ్‌కో దాడులకు దిగుతున్న పరిస్థితుల్లో సైతం జగన్ చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో ప్రజల్లోకి వస్తున్నారన్నారు. బస్సుయాత్రను జయప్రదం చేసిన పార్టీ శ్రేణులు, ప్రజలకు మంత్రి కారుమూరి కృతజ్ఞతలు చెప్పారు.



ఉరిమే ఉత్సాహం.. జై జగన్ అంటూ..



అడిగడిగో జగన్ మావయ్య.. పిల్లల కేరింతలు

యాత్ర సాగిందిలా..

పశ్చిమగోదావరి జిల్లా తేతల్లిలో రాత్రి బస క్యాంపు నుంచి సీఎం జగన్ తణుకు, సిద్ధాంతం మీదుగా డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా గోపాలపురం, ఈతకోట, రావులపాలెం, జొన్నాడ జంక్షన్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి మూలస్థానం క్రాస్, చెముడులంక, మడికి జంక్షన్, పొట్టిలంకకు చేరుకున్నాక బస్సు యాత్ర భోజన విరామానికి కొద్దిసేపు ఆగింది. సాయంత్రం వేమగిరి జంక్షన్, ధవళేశ్వరం ఇండస్ట్రియల్ ఏరియా, బొమ్మూరు సెంటర్ రాజమండ్రి సిటీ ముఖద్వారం మోరంపూడి జంక్షన్‌కు సాయంత్రం 5.34 గంటలకు సీఎం జగన్ చేరుకున్నారు. అక్కడ నుంచి రాజమండ్రి నగరంలోకి యాత్ర ప్రవేశించింది. మోరంపూడి జంక్షన్ నుంచి తాడితోట, షెల్టన్ సెంటర్, దేవీ చౌక్, పేపరు మిల్లు, కాతేరు గామన్ బ్రిడ్జి, దివాన్‌చెరువు, రాజానగరం మీదుగా ఎస్‌టీ రాజాపురంలో రాత్రి బస క్యాంపునకు చేరారు.

నామినేషన్ల సందడి షురూ

- ఉమ్మడి జిల్లాలో ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ ఘట్టం
- తొలిరోజు ఏలూరు జిల్లాలో 6, పశ్చిమలో ఒకటి దాఖలు
- ఏలూరు అసెంబ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఆళ్ల నాని
- నేడు రెండు జిల్లాల్లోనూ భారీగా నామినేషన్లు వేయనున్న అభ్యర్థులు


ఏలూరులో నామినేషన్ వేసేందుకు వెళుతూ ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే నాని

సాక్షి ప్రతినిధి, ఏలూరు: సార్వత్రిక ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ వెలువడటంతో నామినేషన్ల స్వీకరణ ఘట్టం గురువారం ప్రారంభమైంది. తొలిరోజు ఏలూరు జిల్లాలో ఆరు, పశ్చిమగోదావరి జిల్లాలో ఒకటి చొప్పున నామినేషన్లు దాఖలయ్యాయి. ఉమ్మడి పశ్చిమలో రాజకీయ సందడి తారాస్థాయిలో ఉంది. అన్ని పార్టీల అభ్యర్థుల హోరాహోరీ ప్రచారం, పాదయాత్రలతో పొలిటికల్ హీట్ పెరిగింది. తొలిరోజు ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ల నాని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

ముహూర్తాలు చూసుకుని..

నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఈనెల 25 వరకు కొనసాగనుంది. పార్లమెంట్ అభ్యర్థులు ఆయా జిల్లాల కలెక్టర్లకు, అసెంబ్లీ అభ్యర్థులు తహసీల్దార్ కార్యాలయాల్లోని రిటర్నింగ్ అధికారులకు నామినేషన్లు సమర్పించాలి. అధికార వైఎస్సార్ సీపీతో పాటు ప్రతిపక్ష కూటమి పార్టీ అభ్యర్థులతో పాటు ఇండిపెండెంట్లు ముహూర్తాలు చూసుకుని నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. ఒక అభ్యర్థి గరిష్ఠంగా నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేస్తున్నారు.

నేడు భారీగా నామినేషన్లు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా శుక్రవారం భారీగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయనున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు తణుకు నుంచి పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఆచంట నుంచి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు, నరసాపురం నుంచి చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, భీమవరం నుంచి ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్, ఉండి నుంచి పీవీఎల్ నర్సింహరాజు, నరసాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాల భారీ ర్యాలీలతో వెళ్లి నామినేషన్లు వేయనున్నారు. ఏలూరు జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా వైఎస్సార్ సీపీ అభ్యర్థులు దెందులూరు నుంచి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి భారీ బైక్ ర్యాలీతో నామినేషన్ వేయనున్నారు. అలాగే పశ్చిమలో కూటమి అభ్యర్థులుగా టీడీపీ నుంచి పాలకొల్లులో నిమ్మల రామానాయుడు, ఆచంట నుంచి పితాని సత్యనారాయణ, తణుకు నుంచి ఆరిమిల్లి రాధాకృష్ణ, తాడేపల్లిగూడెం నుంచి జనసేన అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ నామినేషన్లు దాఖలు చేయనున్నారు.

25 వరకు నామినేషన్ల సందడి

- 20న చింతలపూడి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కంభం విజయరాజు, 22న కైకలూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు, ఏలూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్, నరసాపురం బీజేపీ ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాసవర్మ, చింతలపూడి టీడీపీ అభ్యర్థి సొంగా రోషన్, నరసాపురం జనసేన అభ్యర్థి బొమ్మిడి నాయకర్, ఉండి టీడీపీ అభ్యర్థి మంతెన రామరాజు (అభ్యర్థిత్వం ఖరారు అయితే) నామినేషన్లు వేయనున్నారు.
- 23న నూజివీడు వైఎస్సార్ సీపీ అభ్యర్థి మేకా వెంకట ప్రతాప అప్పారావు, కైకలూరు బీజేపీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్, ఏలూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బడేటి చంటి, ఉంగుటూరు జనసేన అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు నామినేషన్లు దాఖలు చేయనున్నారు.
- 24న పోలవరం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి, పాలకొల్లు వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి), నూజివీడు టీడీపీ అభ్యర్థి కొలుసు పార్థసారథి నామినేషన్లు వేయనున్నారు.
- 25న తాడేపల్లిగూడెం వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, ఉంగుటూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు నామినేషన్లు దాఖలు చేయనున్నారు.

తొలిరోజు పార్లమెంట్‌కి ఒకటి, అసెంబ్లీకి ఆరు

ఏలూరు (మెట్రో): నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన మొదటి రోజు ఏలూరు జిల్లాలో ఏలూరు పార్లమెంట్‌కు ఒకటి, అసెంబ్లీ నియోజకవర్గాలకు 6 చొప్పున నామినేషన్లు దాఖలయ్యాయి. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గానికి లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున మెండెం సంతోష్ కుమార్ తన నామినేషన్‌ను కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌కు అందజేశారు. అసెంబ్లీ నియోజకవర్గాలకు 6 నామినేషన్లు దాఖలయ్యాయి. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి వైఎస్సార్‌సీపీ నుంచి ఆళ్ళ కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని), దెందులూరు నియోజకవర్గానికి జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున ఆలపాటి నరసింహమూర్తి, పోలవరం నియోజకవర్గానికి జనసేన పార్టీ నుండి చిర్రి బాలరాజు, గోండ్వానా దండకారణ్య పార్టీ నుంచి మడకం వెంకటేశ్వరరావు నామినేషన్ దాఖలు చేశారు. నూజివీడు నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థులుగా ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, ముద్దరబోయిన రాధిక నామినేషన్లు దాఖలు చేశారు. ఉంగుటూరు, చింతలపూడి, కైకలూరు నియోజకవర్గాలలో నామినేషన్లు దాఖలు కాలేదు.

క్లుప్తంగా

నామినేషన్లకు పటిష్ట బందోబస్తు


అజిత, జిల్లా ఎస్పీ

భీమవరం: ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ డాక్టర్ అజిత తెలిపారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులు పాటించాల్సిన ఎన్నికల నియమావళికి సంబంధించి గురువారం ఆమె ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంటు స్థానానికి అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అభ్యర్థులు, సానుభూతిపరులు ఎన్నికల సంఘం విధివిధానాలను తప్పక పాటించాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నామినేషన్ ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతులు పొందాలని, సమయం, వారు ప్రయాణించే మార్గం వివరాలు ముందుగా తెలియజేయాలని సూచించారు. ఊరేగింపులో పది వాహనాలకు మించి ఉండరాదని, డీజేలు, మందుగుండు సామగ్రిని ఉపయోగించాదన్నారు. అభ్యర్థుల ప్రసంగాల్లో ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా చూడాలన్నారు. నామినేషన్ల దాఖలు సమయంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయం పరిధిలో 100 మీటర్ల లోపులో అభ్యర్థికి చెందిన మూడు వాహనాలను మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు.

గుడాల గోపికి రిటైర్డ్ ఎస్పీ మూర్తి మద్దతు

పోడూరు: పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడాల గోపికి పెనుమదం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎస్పీ జీవీఎస్ మూర్తి మద్దతు తెలియజేశారు. పెనుమదంలో గురువారం వైఎస్సార్ సీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లో స్థిరపడిన రిటైర్డ్ ఎస్పీ మూర్తి ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపికి తన మద్దతు తెలిపారు. ఆత్మీయ సమావేశం సందర్భంగా ఆయన మండల కన్వీనర్ పితాని చిన్నా, గ్రామక కమిటీ అధ్యక్షుడు గెద్దాడ ఏసులతో ఫోన్‌లో మాట్లాడారు. ఎన్నడూ లేనివిధంగా అన్నివర్గాలకు సమన్యాయంతో పరిపాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు తన సంఘీభావం తెలుపుతూ పాలకొల్లు ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపికి, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు తన మద్దతు తెలియజేస్తున్నట్లు మూర్తి స్థానిక నాయకులతో మాట్లాడుతూ చెప్పారు. మూర్తి మద్దతుతో మరింత ఉత్సాహంతో ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల విజయానికి మరింత ఉత్సాహంగా కృషి చేస్తామని పెనుమదం వైఎస్సార్ సీపీ నాయకులు తెలిపారు.

వైఎస్సార్ సీపీలో చేరిన కూటమి నేతలు


గమిని సుబ్బారావును వైఎస్సార్ సీపీ కండువాతో సత్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ


వైఎస్సార్ సీపీలో చేరిన కూటమి నేతలతో గుడాల గోపి

తాడేపల్లిగూడెం అర్బన్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ సీపీలోకి కూటమి నేతలు వలసలు కొనసాగుతున్నాయి. గురువారం పలు చోట్ల టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులు వైఎస్సార్ సీపీలో చేరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన గమిని సుబ్బారావు గురువారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గమినిని మంత్రి కొట్టు వైఎస్సార్ సీపీ కండువా వేసి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాజీ వైస్ చైర్మన్, వ్యాపారవేత్త గమిని సుబ్బారావు వైఎస్సార్ సీపీలో చేరడం శుభ సూచకమన్నారు. ఆర్యవైశ్యులు ప్రశాతంగా వ్యాపారాలు చేసుకోవాలి, అందరితోను స్నేహంగా ఉండాలనే సదుద్దేశంతో ముందుకు వెళతారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం బస్సు యాత్రకు ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారన్నారు. ఇది చూసిన కూటమి నేతలు అయోమయంలో ఉన్నారన్నారు. గమని సుబ్బారావు మాట్లాడుతూ వైఎస్సార్‌సిపి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పాలన చూసి ఆకర్షితులై జగన్ సమక్షంలో పార్టీలో చేరానన్నారు. ప్రజల భవిష్యత్తు జగన్‌మోహనరెడ్డి అని సుబ్బారావు అన్నారు. అప్సడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాం మాట్లాడుతూ గమని సుబ్బారావు వంటి వ్యక్తులు వైఎస్సార్‌సిపిలోకి చేరడం సంతోషకరమన్నారు. తాడేపల్లి గూడెంలో కొట్టు సత్యనారాయణను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు.


గుండుగొలనులో పుప్పాల కార్తీక్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: సీఎం వైఎస్ జగన్ పాలన మెచ్చే ఇతర పార్టీల నేతలు వైఎస్సార్ సీపీలో చేరుతున్నారని వైఎస్సార్ సీపీ పాలకొల్లు అసెంబ్లీ అభ్యర్థి గూడాల గోపి అన్నారు. పాలకొల్లులో గురువారం 18వ వార్డు టీడీపీ, జనసేన, బీజేపీలకు చెందిన 25 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరందరికి గుడాల గోపి వైఎస్సార్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వార్డు ఇన్‌చార్జి రామాంజుల పెద్దమదు, ఖండవల్లి వాసుల సమక్షంలో పసుపులేటి రమేష్, పసుపులేటి సుధ, పసుపులేటి జాన్,కొండేటి హనోక్, పసుపులేటి దివ్య, పసుపులేటి రాజేష్, కొంజు మరేష్, కొల్లి పాప, బెజవాడ లక్ష్మీ, కంకిపాటి శ్రీదర్, వడ్లపాటి పల్లంరాజు, తెన్నేటి రాజేష్‌బాబు, తానేటి బ్రూస్‌రామ్, కానూరి రమణ, అనపర్తి రవిబాబుల కుటుంబ సభ్యులు వైఎస్సార్ పార్టీలో చేరారు. సంచారజాతుల కార్పోరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, యడ్ల తాతాజీ, గుమ్మాపు వరప్రసాద్, పాలపర్తి కృపానాథ్, సనమండ సురేష్, పసుపులేటి వీరాస్వామి, రామాంజు చిన్నమధు, కె.జక్కరయ్య, ఎం.జయరావు పాల్గొన్నారు.

గుండుగొలనులో..

భీమడోలు: గుండుగొలనుకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు గురువారం రాత్రి వైఎస్సార్ సీపీ భీమడోలు మండల ఇన్‌చార్జి పుప్పాల కార్తీక్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఐదేళ్లలో సీఎం వైఎస్ జగన్ పేదలకు అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు తమను ఎంతగానో ఆకర్షించాయని, అందుకే టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరుతున్నామని వారంతా ప్రకటించారు. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు గ్రామాన్ని అభివృద్ధి చేశారని, సొంతింటి కలను సాకారం చేశారన్నారు. అనంతరం పుప్పాల కార్తీక్ సమక్షంలో టీడీపీకి చెందిన వెలగల కృష్ణ, పి.సతీష్, పి.ప్రసాద్, రెడ్డి ప్రసాద్, విశాఖ పవన్, విశాఖ రంగ, గోంగాడ శివ, గుమ్మడి దుర్గారావు, ఆళ్ల దుర్గారావు, ఆళ్ల హేమంత్ తదితరులకు పార్టీ కండువాలను వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ యాదవ్‌లను గెలిపించేందుకు యుద్ధ సైనికుల్లా పని చేయాలని కార్తీక్ వారిని కోరారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు ముదుండి సూర్యనారాయణరాజు, నాయకులు జహీర్, పసుపులేటి శ్రీను, వార్డు సభ్యుడు గొటికల మురళీ, నాయకులు నల్ల శ్రీను, మద్రాపు బాబు, వగ్వాల రామస్ పాల్గొన్నారు.

మీకు తెలుసా?

సెంటిమెంటు స్వామి


నందమూరులో వేంకటేశ్వరస్వామి

తాడేపల్లిగూడెం: దండాలు స్వామి.. వెంకన్న స్వామి.. అంటూ నందమూరు వెంకన్నను దర్శించుకోకుండా ఎన్నికల వేళ రాజకీయ నాయకులు ప్రచారానికి శ్రీకారం చుట్టరు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించే ఏ అభ్యర్థి అయినా తాడేపల్లిగూడెం మండలం నందమూరులో వెంకన్నను దర్శించుకోవడం ఆనవాయితీ. ఇక్కడ స్వామి ఆశీస్సులు ఉంటే విజయం తథ్యమని ఓ విశ్వాసం. దీంతోపాటు భౌగోళికంగా చూసినా నియోజకవర్గానికి తూర్పు దిశలో ఈ గ్రామం ఉంది. ఆలయ ప్రాంగణంలో సుమారు 300 వందల ఏళ్ల నాటి గన్నేరు పూల చెట్టు ఉంది. ఆధ్యాత్మిక విశేషాలు. ఆలయాల ప్రాశస్త్యాన్ని తెలిపే తాళపత్ర గ్రంథాలు ఇక్కడ భద్రంగా ఉన్నాయి. మొఖాసా గ్రామంగా ఉన్న ఈ పల్లె చాలాకాలం పాటు దొరల జమానాగా ఉంది. పద్మనాయక వెలమ సామాజికవర్గానికి చెందిన మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావుకు ఈ గ్రామంలో సంబంధ బాంధవ్యాలు ఉన్నాయి. ఆయన ఏడాదికి ఒక్కసారైనా ఇక్కడకు వచ్చి స్వామిని దర్శించుకునేవారు. అలాగే ఆయన కుమారుడు వెంకటరావు ఎమ్మెల్యే హోదాలో పలు మార్లు ఇక్కడకు వచ్చారు. రాజకీయంగా సెంటిమెంట్‌గా ఈ ఆలయ దర్శనం చేస్తుంటారు.

భవన్స్‌లో ముగిసిన త్రోబాల్ పోటీలు


భవన్స్ ఇంటర్ స్కూల్ బాలికల త్రోబాల్ పోటీల విజేతలకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

పాలకొల్లు (సెంట్రల్): భవన్స్ ఇంటర్ స్కూల్ బాలికల త్రోబాల్ పోటీలు భారతీయ విద్యా భవన్స్ గ్రీన్ ఫీల్డ్స్ పాఠశాలలో ఘనంగా నిర్వహించామని పాఠశాల డైరెక్టర్ ఎంఎస్ఎన్ మూర్తి చెప్పారు. భీమవరం, పాలకొల్లు, వడ్లవానిపాలెం, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, గుంటూరు భవన్స్‌కు చెందిన క్రీడాకారిణులు పాల్గొన్నారన్నారు. వడ్లవానిపాలెం భవన్స్ విద్యార్థిని వై.వైష్ణవి బెస్ట్ సర్వర్ అవార్డును కైవసం చేసుకుందని తెలిపారు. పోటీల్లో తాడేపల్లిగూడెం ప్రథమస్థానం, గుంటూరు ద్వితీయ స్థానం, భీమవరం తృతీయ స్థానంలో నిలిచాయన్నారు. పీడీ గొట్టుముక్కల శేఖరరాజు గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సామంతపూడి శ్రీరామరాజు, ప్రిన్సిపాల్ ఐ.మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ ఎంపీ సూర్యన్, అధ్యాపకులు, పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ పరిశీలన

భీమవరం (ప్రకాశంచౌక్) : ఎన్నికలకు సంబంధించి జిల్లాకు నియమించిన వ్యయ పరిశీలకులు గురువారం భీమవరం కలెక్టరేట్‌లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌ను పరిశీలించారు. ముందుగా వ్యయ పరిశీలకులు పియూష్ శుక్లా, మోహన్ అగర్వాల్, విక్రమాదిత్య మీనా కలెక్టరేట్‌లో కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కలెక్టరేట్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌లో విభాగాలను పరిశీలించారు. ఎంసీసీ, ఎంసీఎంసీ, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ సెల్, వ్యయ మానిటరింగ్ సెల్, సీజర్స్, సువిధ, గ్రీవెన్స్–రిడ్రెసల్ సెల్ తదితర విభాగాల గురించి కలెక్టర్ వారికి వివరించారు. కంట్రోల్ రూమ్ సేవలపై ఎన్నికల వ్యయ పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు. జేసీ సీవీ ప్రవీణ్ ఆదిత్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కానాల సంగీత్ మాధుర్ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి బాస్కెట్‌బాల్ అంతర్ జిల్లా పోటీలు

నూజివీడు: పట్టణంలోని బేతస్థ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఆవరణలో ఈనెల 19 నుంచి 22వ తేదీ వరకు ఏపీ స్టేట్ 9వ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ బాలుర, బాలికల బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు బాస్కెట్‌బాల్ కోచ్ వాకా నాగరాజు గురువారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ బాస్కెట్‌బాల్ అసిసోయేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీల్లో రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాలకు చెందిన బాస్కెట్‌బాల్ జట్లు పాల్గొంటాయన్నారు. లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహించే ఈ పోటీలను బేతస్థ ఇంటిగ్రేటెడ్ స్కూల్, విక్టోరియా పురమందిరంలో ఉన్న బాస్కెట్‌బాల్ కోర్టులలో ప్రతి రోజూ ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ

- 25 వరకు నామినేషన్ల స్వీకరణ, 26న నామినేషన్ల పరిశీలన, 29న ఉపసంహరణ
- ఆర్డీవో శ్రీనివాసులు రాజు



భీమవరం: భీమవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో కే శ్రీనివాసులురాజు తెలిపారు. గురువారం తన చాంబర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థి నేరుగా గాని ప్రతిపాదనతోగానీ నేటి నుంచి 25వ తేదీ గురువారం వరకు నామినేషన్లు దాఖలు చేయకోవచ్చునని అన్నారు. ప్రభుత్వ సెలవు రోజుల్లో కాకుండా ఏరోజైనా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల లోపు భీమవరం మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణంలోని ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారి, తహసీల్దార్‌కు గానీ నామినేషన్లు అందించవచ్చున్నారు. ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ల పత్రాలను పొందవచ్చునని, ఈనెల 26న ఉదయం 11 గంటల నుంచి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల పరిశీలన జరుగుతుందని, ఏదైనా అభ్యర్థి నామినేషన్ ఉపసంహరణ సందర్భంలో ఫారం–5 ద్వారా అభ్యర్థి రాత పూర్వకంగా ఉపసంహరించుకోవచ్చునని, అనంతరం అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం జరుగుతుందన్నారు. మే 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు.

విద్యార్థులకు నైతిక విలువలు అవసరం



ఉద్యాన కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న వీసీ టి.జానకీరామ్

ఉద్యాన వర్సిటీ వీసీ టి.జానకీరామ్

తాడేపల్లిగూడెం: విద్యార్థులకు నైతిక విలువలు అవసరం అని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతి టి.జానకీరామ్ అన్నారు. వెంకట్రామన్నగూడెంలోని ఉద్యాన కళాశాల 18వ వార్షికోత్సవం గురువారం రాత్రి జరిగింది,. వీసీ మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఉల్లాసం కోసం క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలన్నారు. ఈ సందర్భంగా యూట్యూబ్‌లో వర్చువల్ క్లాస్‌రూమ్‌ను ప్రారంభించారు. కళాశాల మ్యాగజైన్ సౌగంధిని ఆవిష్కరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వర్సిటీ అధికారులు పద్మావతమ్మ, సలోమి, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

22, 23 తేదీల్లో గురుకులాల్లో ప్రవేశాలకు కౌన్సెలింగ్

ఏలూరు (టూటౌన్): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశాలకు బాలురకు పెదవేగి గురుకుల పాఠశాలలో ఈనెల 22న, బాలికలకు పోలసానిపల్లి గురుకుల పాఠశాలలో ఈ నెల 23న కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా సమన్వయ అధికారి యస్.భారతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పెదవేగి, చింతలపూడి, ఆరుగొలను, నరసాపురం, న్యూ ఆరుగొలను గురుకుల పాఠశాలల్లో చేరేందుకు ఆసక్తి ఉన్న బాలికలు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల పెదవేగిలో ఈ నెల 22వ తేదీ ఉదయం 9 గంటలకు నిర్వహించే కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని కోరారు. పోలసానిపల్లి, వట్లూరు, ద్వారకాతిరుమల, జంగారెడ్డిగూడెం, నూజివీడు, ఆచంట గురుకుల బాలుర పాఠశాలల్లో చేరేందుకు పోలసానిపల్లి గురుకుల పాఠశాలలో ఈ నెల 23న ఉదయం 9 గంటలకు నిర్వహించే కౌన్సెలింగ్‌కు హాజరు కావాలన్నారు. ప్రవేశ పరీక్షల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులతో ఇప్పటికే ఆన్‌లైన్ విధానంలో సీట్ల భర్తీ జరిగినట్లు తెలిపారు. మెరిట్‌తో పాటు రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు అనుగుణంగా మిగిలిన సీట్లను భర్తీ చేస్తామన్నారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే ద్యార్థులు ప్రవేశపరీక్ష హాల్ టికెట్, ర్యాంక్ కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, నాలుగో తరగతి స్టడీ సర్టిఫికెట్, ఆధార్ వెంట తీసుకురావాలని సూచించారు. బాలురకు సంబంధించి ఎస్సీ–48, బీసీ–7, బీసీ (సీ)–26, ఎస్టీ–14, ఓసీ–1 కలిపి మొత్తం 96 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. బాలికలకు సంబంధించి ఎస్సీ–36, బీసీ–7, బీసీ(సీ)–31, ఎస్టీ–12, ఓసీ–1 కలిపి మొత్తం 87 సీట్ల ఖాళీలు ఉన్నట్లు జిల్లా సమన్వయ అధికారి ఎన్.భారతి వివరించారు.

విద్యుదాఘాతానికి కూలీ మృతి

ఉండి: రొయ్యల పట్టుబడికి వెళ్లిన ఉండి కాళింగపేటకు చెందిన సింగూరి నాగరాజు (40) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. చిలుకూరులో గురువారం ఓ చెరువులో రొయ్యల పట్టుబడికి వెళ్లాడు. పట్టుబడి చేస్తుండగా, చెరువు గట్టుపై ఉన్న విద్యుత్ ఎర్త్‌వైర్ పైపును పట్టుకోగా, విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

క్లుప్తంగా

నేడు నామినేషన్ దాఖలు



తణుకు అర్బన్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి శుక్రవారం ఉదయం 10.26 గంటల ముహూర్తానికి తాను నామినేషన్ వేయనున్నట్లు మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 8.30 గంటలకు తణుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి పాదయాత్రగా బయలుదేరి రాష్ట్రపతి రోడ్డు మీదుగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ వేస్తానన్నారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

సంక్షేమ రాజ్యం జగన్‌తోనే సాధ్యం



ప్రచారం చేస్తున్న కొట్టు తనయుడు రాజేష్

తాడేపల్లిగూడెం అర్బన్: రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డికే సాధ్యమని సంక్షేమాన్ని కోరుకొనే ప్రతీ ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి రాష్ట్రంలో జగన్‌ను, తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో మంత్రి కొట్టు సత్యనారాయణను గెలిపించాలని కొట్టు తనయుడు కొట్టు బాలరాజేష్ కోరారు. స్థానిక 12, 10 వార్డుల్లో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు శాంతి భద్రతలతో, ప్రశాంతమైన జీవనం సాగించాలంటే ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చామన సూర్యచంద్రరావు, కర్రి భాస్కరరావు, బోణం విజయనిర్మల, కొడే శ్రీను, కొల్లాటి బాలాజి తదితరులు పాల్గొన్నారు.

11 వేల ఎకరాల్లో వరి కోతలు పూర్తి

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలో రబీ సీజన్‌కు సంబంధించి 11 వేల ఎకరాల్లో వరి కోతలు పూర్తయ్యాయని మండల వ్యవసాయాధికారి ఆర్ఎస్.ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మండలంలో మొత్తం ఆయకట్టు 25 వేల ఎకరాలు కాగా, ఇప్పటి వరకు 11వేల ఎకరాల్లో వరి కోతలు పూర్తయ్యాయన్నారు. ఎంటీయు 1121 రకం వరిని రైతులు వెంటనే కోయాలని, ఎక్కువ రోజులు పంటపై ఆరబెట్టవద్దని సూచించారు.

తణుకులో జన జైత్రయాత్ర

- ఉత్సాహంగా సాగిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర
- అడుగడుగునా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం
- జాతీయ రహదారిపై ఇరువైపులా బారులు తీరిన ప్రజలు



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అభివాదం చేస్తున్న ప్రజలు

తణుకు/తణుకు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తణుకులో ఘనస్వాగతం లభించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కోలాహలంతో తణుకులో జగన్నినాదంతో మార్మోగింది. తణుకు మండలం తేతలి శివారులో సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి బస ఏర్పాటు చేసిన ప్రాంతం నుంచి గురువారం ఉదయం మేమంతా సిద్ధం బస్సు యాత్ర ప్రారంభమైంది. భీమవరంలో మేమంతా సిద్ధం బహిరంగ సభ అనంతరం జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్ర మంగళవారం రాత్రి 9.30 గంటలకు తేతలిలో శిబిరం వద్దకు చేరుకుంది. బుధవారం రోజంతా శిబిరంలోనే గడిపిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని గురువారం ఉదయం కార్యకర్తలు, నాయకులు, అభిమానులు కలిశారు.

జనసంద్రమైన హైవే...

తేతలిలో సీఎం జగన్‌ను చూసేందుకు పార్టీ శ్రేణులు, అభిమారులు పోటెత్తడంతో బస ప్రాంతమంతా జనసంద్రంగా మారింది. మండుటెండలో సైతం మహిళలు, చిన్నారులు, వృద్ధులు సీఎం జగన్‌ను చూసేందుకు పోటీ పడ్డారు. దీంతో అడుగడుగునా బస్సు బయటకు వచ్చి మెట్లుపై కూర్చుని వినతులు స్వీకరించారు. ప్రతి ఒక్కరితో ఓపికగా మాట్లాడుతూ వారు చెప్పే సమస్యలు వింటూ పరిష్కార మార్గాలు చూపించారు. మరోవైపు యువత బైక్‌లతో ర్యాలీలు చేస్తూ కేరింతలు కొట్టారు.

అడుగడుగునా ఘనస్వాగతం

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వస్తున్నారనే సమాచారంతో పెద్ద ఎత్తున మహిళలు రోడ్డుపైకి చేరుకున్నారు. తణుకు మండలం తేతలి శివారు జాతీయ రహదారి ఆనుకుని ఏర్పాటు చేసిన జగన్ బస ప్రాంతం నుంచి తేతలి సెంటర్, తేతలి వై-జంక్షన్, శర్మిష్ట సెంటర్, ఉండ్రాజవరం జంక్షన్, పెరవలి వై-జంక్షన్ మీదుగా తూర్పుగోదావరి జిల్లాలోకి రోడ్ షో ప్రవేశించింది. ఉదయం 7 గంటల నుంచే జగన్‌మోహన్‌రెడ్డి కోసం వేచి చూశారు. పోలీసులు సైతం అభిమానులను నిలువరించేందుకు శ్రమించాల్సి వచ్చింది. బస్సు యాత్రలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోపాటు రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు, ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్, నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరు ఉమాబాల తదితరులు ఉన్నారు.



సీఎం జగన్‌ను చూసి విద్యార్థినుల ఉత్సాహం



అడిగో జగనన్న అంటూ మహిళల ఆనందం



బిల్డింగును ఎక్కి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూస్తున్న ప్రజలు



తన పిల్లాడిని భుజంపై ఎక్కించుకున్న జగన్ మావయ్యను చూపిస్తున్న తల్లి

ఎల్లప్పుడూ వ్యాపారులకే అండగా నిలిచాం

తాడేపల్లిగూడెం అర్బన్ : తాను అధికారంలో ఉన్నా లేకపోయినా వ్యాపారులు తమ వ్యాపారాలను ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు ఎల్లప్పుడూ అండగా నిలిచానని ఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి, వైఎస్సార్‌సిపి నియోజకవర్గ శాసన సభ అభ్యర్థి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో గురువారం చేరిన గమని సుబ్బారావు సాయంత్రం కొట్టు సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. తాను రాజకీయాల్లోకి రాకముందు తాడేపల్లిగూడెంలో అసాంఘిక శక్తులు, అరాచకాలు చేస్తూ వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేసేవారన్నారు. తాను మొదటిసారి 2004లో ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం రౌడీమూకల్ని, గుండాలను ఉక్కుపాదంతో అణచివేశామన్నారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో అరాచక శక్తులు లేవన్నారు. తాడేపల్లిగూడెంలో వ్యాపారలందరికీ కొట్టు వుంటే అండగా ఉంటారనే ధైర్యం అందరికీ ఉందన్నారు. వ్యాపారపరంగా, రాజకీయపరంగా అందరూ తనకు అండగా నిలిచారన్నారు. తనను తన పదవిని ఉపయోగించుకుని కొందరు వ్యక్తులు కోట్లు రూపాయలు గడించారన్నారు. ఇప్పుడు పార్టీని వీడి కూటమిలోకి వెళ్ళి ఏదో చేద్దామని ఊహల్లో ఉన్నారని వారి ఆటలు సాగవని మంత్రి కొట్టు హెచ్చరించారు. పట్టణంతోపాటు నియోజకవర్గం అబివృద్ధి, ప్రజలకు ప్రశాంత జీవనం సాగించేలా అన్ని వసతులు కల్పించడం కోసమే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తాను వచ్చిన ఉద్దేశ్యాన్ని నెరవేర్చానని అన్నారు. గమని సుబ్బారావు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పాలన చూసి ఆకర్షితులై జగన్ సమక్షంలో పార్టీలో చేరానన్నారు. ప్రజల భవిష్యత్తు జగన్‌మోహనరెడ్డి అని సుబ్బారావు తెలిపారు. అప్పడా వైస్ ఛైర్మన్ వడ్డి రఘురాం మాట్లాడుతూ గమని సుబ్బారావు వంటి వ్యక్తులు వైఎస్సార్‌సిపిలోకి చేరడం సంతోషకరమన్నారు. కొట్టు సత్యనారాయణ నిర్ణయం ప్రకారమే గమిని పార్టీలో చేరారని చెప్పారు. తాడేపల్లిగూడెంలో కొట్టు సత్యనారాయణను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కృషి చేయాలని జగన్ చెప్పారన్నారు. కార్యక్రమంలో కొలుకులూరి ధర్మరాజు, కర్రి భాస్కరరావు, గుండుబోగుల నాగు, చెన్నా జనార్దన్, బొద్దాని శ్రీనివాస్, మానికొండ వెంకటేశ్వరరావు, రామిరెడ్డి రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని పెదతాడేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వార్షిక మరమ్మతుల్లో భాగంగా శుక్రవారం ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ఒక ప్రకటన విడుదల చేశారు. తాడేపల్లిగూడెం పట్టణం, రూరల్, పెంటపాడు మండలాల్లోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నామని స్పష్టం చేశారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

తొలిరోజు నామినేషన్లు నిల్

తాడేపల్లిగూడెం: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గానికి గురువారం ఉదయం ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చారు. తొలిరోజు ఎవ్వరూ నామినేషన్లు వేయలేదని ఏఆర్‌ఓ బి.మురళీకృష్ణ విలేకరులకు తెలిపారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): అగ్ని ప్రమాదాలు-నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఐదో రోజు గురువారం అగ్నిమాపక కేంద్రాధికారి గణేశ్న వెంకట రామారావు ఆధ్వర్యంలో ఏపీఎస్ఎస్ఎస్ఆర్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రమాదవశాత్తు అగ్నికీలలు చెలరేగినప్పుడు ఎలా వ్యవహరించాలో తెలుపుతూ డెమో నిర్వహించారు. ర్యాలీ చేసి కరపత్రాలు పంచారు.

తణుకులో..

తణుకు: అగ్నిప్రమాదాలపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తణుకు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఐ.అజయ్‌కుమార్ అన్నారు. తణుకు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో గురువారం పైడిపర్రులోని పెట్రోలు బంకులో మాక్ డ్రిల్ నిర్వహించారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మేన్లు పీఎస్ ఆర్‌వీ ప్రసాద్, అల్లు అప్పారావు, డ్రైవర్ ఆపరేటర్లు బి.సుధాకర్, ఎంవీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

పెంటపాడు: మండలంలోని కె.పెంటపాడు బైరాగి మఠంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీరామనవమి పురస్కరించుకుని గురువారం సాయంత్రం స్వామివార్లకు దివ్యరథోత్సవ కార్యక్రమం ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈవో ఎ. శివశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు త్రిలోచన దాస్, పూర్ణచంద్రత్రిపాఠి, రామశర్మ తదితరులు వైదిక కార్యక్రమాలను చేసిన అనంతరం రథోత్సవం నిర్వహించారు. అనంతరం గరుడ వాహనోత్సవం నిర్వహించారు.